విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా
గురువారం 12 జూన్ 2025. 4 పేజీలు



గరుడ వాహనంపై శ్రీ అచ్యుత స్వామి

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండలంలోని, కుల్లూరు గ్రామంలో వెలసియున్న శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ అచ్యుత స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం నిత్యహోమము, పల్లకి సేవ, గరుడ వాహనం పై వెదవతారంలో శ్రీ అచ్యుత స్వామి గ్రామోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

రైతులు నూతన సాంకేతికతను ఉపయోగించుకొని

ఆదాయాన్ని రెట్టింపు చేసుకోవాలి

పొగాకు బోర్డు అధికారి రాజగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-కందుకూరు: వికసిత కృషి సంకల్ప అభయాన్ కార్యక్రమంలో భాగంగా కోవూరు గ్రామంలో ఐసిఏఆర్. ఎన్ఐ ఆర్‌టి ఏకేవీకె కందుకూరు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు అధికారి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతును సుసంపన్నం చేయడం మనందరి లక్ష్యం కావాలని అన్నారు. వికసిత కృషి సంకల్ప అభయాన్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం 29.05.25 నుండి 12.06.25 వరకు జరుపుతుందని తెలిపారు. పొగాకు సాగులో నూతన సాంకేతికత ను ఉపయోగించాలని తద్వారా ఆదాయం రెట్టింపు చేయాలని కోరారు. చెప్పారు. రైతు దేశానికి వెన్నెముక అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా 1.5 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందని చెప్పారు. దాదాపు 65 వేల గ్రామాలకు శాస్త్రవేత్తలు వెళ్తారని ఈ అవకాశాన్నీ రైతు సోదరులు వాడుకోవాలని చెప్పారు. పొగాకు సాగులో ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించి ఖర్చులు తగ్గించు కోవాలని అంతే కాకుండానాణ్యమైన పొగాకును పండించాలని చెప్పారు. పొగాకు బోర్డు ఎల్లప్పుడూ రైతు ఉన్నతికి కృషి చేస్తుందని చెప్పారు. పొగాకు బోర్డు అనుమతి మేరకే పొగాకు సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందుకూరు శాస్త్రవేత్త గంగాధర్, పౌల్ట్రీ శాస్త్రవేత్త రాజా రవీంద్ర , ఆర్ బి కే సిబ్బంది పాల్గొన్నారు.

అవార్డులు విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచుతాయి

:ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రతిభను గుర్తిస్తూ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయడం ద్వారా విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచుతాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. నెల్లూరు నగరంలోని డిజిపి కల్యాణ మండపంలో జిల్లా పద్మశాలీ సంఘం నాయకులు 10 వ తరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, టీడీపీ ముఖ్య నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన 100 మంది పద్మశాలీ విద్యార్థులను సన్మానించి నగదు పురస్కారం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లలో పోటీతత్వం పెరుగుతుందని అన్నారు. చిన్నారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేలా లక్ష్యం పెట్టుకుని పనిచేయాలని విద్యార్థులకు సూచించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికిచిన్నపిల్లలంటే మక్కువ ఎక్కువని,అందుకే పేద పిల్లలను ఆదుకునేందుకు విపిఆర్‌విద్య పాఠశాలను ఏర్పాటు చేసిఉచిత విద్యను అందిస్తున్నాం ‘న్నారు. జీవితంలో మానవతావిలువలతో కూడిన విద్య చాలా అవసరం అన్నారు. ప్రతిఒక్కరూఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. రాష్ట్ర పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధాకృష్ణయ్య, పద్మశాలీ సంఘం కన్వీనర్ బాలాజీ, కెవి శేషయ్య నేత, చింతలపూడి పెంచలయ్య, గుత్తికొండ వెంకయ్య, హరికృష్ణ, జానపాటి సుబ్బయ్య, రామనాథం రాజశేఖర్, ధోనిపర్తి పురుషోత్తం, పద్మశాలీ సంఘం నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రొట్టెల పండుగ నిర్వహణను ప్రణాళికాబద్ధంగా చేపట్టండి: కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన నెల్లూరు బారా షాహీద్ దర్గా రొట్టెల పండుగ నిర్వహణను అత్యంత ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని వివిధ విభాగాల అధికారులకు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచించారు. ఏపి వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ తో కలిసి రొట్టెల పండుగ నిర్వహణపై సమీక్షా సమావేశాన్ని కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఎమ్మెల్యే బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జులై నెల 6 వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు పండుగ జరిగే దర్గా ప్రాంగణంలో జోన్ల వారీగా విభాగాల ఏర్పాట్లు, మంచినీటి సదుపాయం, హై మాక్స్ విద్యుత్ లైట్లు, తాత్కాలిక అంతర్గత దారుల నిర్మాణం, పారిశుద్ధ్య నిర్వహణ, బ్లీచింగ్, సున్నం, మొబైల్ టాయిలెట్లు, బయో టాయిలెట్లు, రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు, సి.సి కెమెరాలు, పార్కింగ్ ఏర్పాట్లు, మైక్ అనౌన్స్మెంట్, ఘాట్ ప్రాంతంలో షవర్ల ఏర్పాటు, దుకాణాల మార్కింగ్, రూట్ మ్యాప్ ల ప్రదర్శన, బారికేడ్ల నిర్మాణం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రొట్టెల పండుగ నిర్వహణలో గత ఏడాది జరిగిన లోపాలను గుర్తించి పునరావృతం కాకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. దర్గా కమిటీ ప్రతినిధులను సమన్వయం చేసుకుని అన్ని సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి, కమిషనర్ వై.ఓ నందన్, రూరల్ నియోజకవర్గం కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్మోహన్ రావు, ఈ.ఈ శేషగిరిరావు, సిటీ ప్లానర్ హిమబిందు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, ఆర్డీవో అనూష, డి.ఎస్.పి సింధు ప్రియ, పోలీసు, విద్యుత్, టూరిజం, మత్స్యశాఖ తదితర ప్రభుత్వ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

యోగాంధ్ర రాష్ట్రస్థాయి పోటీలకు

తొలివిడతలో 6 మంది ఎంపిక: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: దేశ ప్రజల శారీరక, మానసిక ఆరోగ్యాలను పెంపొందించేందుకు విశిష్టంగా రూపొందించిన యోగాంధ్ర కార్యక్రమంలో నెల్లూరు జిల్లా స్థాయి తొలివిడతలో 6 మందిని విజేతలుగా ఎంపిక చేశామని, విజేతలుగా నిలిచిన వారిని త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నామని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంలో వార్డు స్థాయి, గ్రామస్థాయి విజేతలుగా నిలిచిన వారిలోనుంచి, నగరపాలక సంస్థ పరిధి, మండల స్థాయి పరిధుల్లో విజేతలుగా నిలిచిన వారికి కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం జిల్లాస్థాయి యోగాభ్యాసం మొదటిరోజు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్ పాల్గొని వివిధ విభాగాలలో జరుగుతున్న యోగాభ్యాసం పోటీలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయిలో మూడు రోజులపాటు వివిధ అంశాలపై జరగనున్న పోటీలలో విజేతలుగా నిలిచిన వారిని త్వరలో జరిగే రాష్ట్రస్థాయి యోగాభ్యాసం పోటీలకు పంపనున్నామని వివరించారు. మొదటి రోజు జరిగిన యోగాభ్యాసం పోటీలలో 160 మంది పాల్గొన్నారు. ఏడు మంది న్యాయ నిర్ణేతల సమక్షంలో అన్ని విభాగాల నుంచి 6 మందిని విజేతలుగా ప్రకటించి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. రెండవరోజు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు, మూడవ రోజు సాంస్కృతిక పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, డి.ఎస్.డి.ఓ యతిరాజు, యోగా పోటీల న్యాయ నిర్ణేతలు, శిక్షకులు పాల్గొన్నారు.

అధిక దిగుబడితో రైతులు సంతోషంగా ఉండాలి: ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నాగరికత ఎంత పెరిగినానాగలి లేనిదే పని జరగదని, రైతు లేనిదే పూట గడవదని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిఅన్నారు. విడవలూరు మండలం చౌకిచర్ల గ్రామంలో నిర్వహించినఏరువాకపౌర్ణమి కార్యక్రమంలోఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వ్యవసాయ పనిముట్లకు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎడ్ల బండిపై ఎక్కి ఏరువాక ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ... వ్యవసాయానికి సంబంధించిన పండుగ ఏరువాక పౌర్ణమి

వసతి గృహంలో చేరుటకు దరఖాస్తు చేసుకోండి: ప్రిన్సిపాల్

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని చుండిగ్రామంలో ఉన్న చుండి ఆదర్శ పాఠశాలలో ఉన్న బాలికల వసతి గృహంలో 2025-26సంవత్సరంనకు చేరుటకు 9,10,11మరియు 12 తరగతి బాలికల నుంచి దరఖాస్తు కోరుతున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పడమటి శ్రీవేంకటేశ్వర్ బుధ వారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9,10,11మరియు 12తరగతుల బాలికలకు 50సీట్లు మాత్రమే ఉన్నాయని, రిజర్వేషన్ ప్రకారమే సీట్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఆసక్తి గల బాలికలు పాఠశాల నందు ప్రిన్సిపాల్ ను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర-తోటపల్లిగూడూరు: తోటపల్లి గూడూరు మండలం చిన్న చెరుకూరు కూడలి వద్ద గత రాత్రి రోడ్డు ప్రమాదంలో మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తున్న యువకుడు మృతి చెందిన సంఘటన పోలీసు వర్గాల ద్వారా తెలుస్తుంది. ఇందుకూరుపేట మండలం కు చెందిన వెంపులూరు సతీష్ (30) గత రాత్రి మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తూ అదుపుతప్పి పక్కనున్న కాలువలో పడిపోవడంతో మృతి చెందాడు. ఉదయం ఈ విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో తోటపల్లి గూడూరు పోలీసులు మృతదేహాన్ని పోస్ట్ మార్టం తరలించారు.ప్రమాద విషయమై కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు ఈ రోడ్డు సమీపంలో గతంలో కూడా పలు ప్రమాదాలు చోటు చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం: ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర-విడవలూరు : పల్లెలను పట్టణాలుగా మార్చి. ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహాయ సహకారాలతో కోవూరు నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. 1.20 కోట్లతో నిర్మించనున్న విడవలూరు - వావిళ్ళ, అన్నారెడ్డిపాలెం- పురిణి రోడ్లకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఈ నెల 12న కోవూరు నియోజకవర్గంలో స్పౌజ్ పింఛన్లు అందించనున్నట్లు పేర్కొన్నారు. కోవూరు నియోజకవర్గంలో నీటి వసతి లేదన్న మాట వినిపించకూడదనిఆమె స్పష్టంచేశారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని ఆమె పేర్కొన్నారు. కూటమి పాలనలో మన గ్రామాలను ఇలాగే అభివృద్ధి చేసుకుందామని ఆమె పిలుపునిచ్చారు. అభివృద్ధి క్రతువుతో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షులు ఏటూరు శ్రీహరిరెడ్డి, బెజవాడ వంశీరెడ్డి, అచ్యుత్ రెడ్డి, అడపాల శ్రీధర్‌రెడ్డి, చెముకుల చైతన్య, పాశం శ్రీహరి రెడ్డి, బెజవాడ గోవర్ధన్‌రెడ్డి, సింహాద్రి అయ్యప్ప, సర్పంచి బండ్ల కవిత, కె. మధు, సంగు హరి, పెద్దల శేఖరయ్య,పైడిగాని నాగేశ్వరరావు, శ్రీహరి,రాఘవేంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

రైతులు సంతోషంగా ఉండాలి: ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

(మొదటి పేజి తరువాయి) అని, డెల్టా ప్రాంతమైన కోవూరులో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఉందన్నారు. సాగునీరు రైతులకు సరిపడా ఉందని, ఈ ఏడు పంటలు బాగ పండాలని ఆమె ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తున్నారని, స్వర్ణాంధ్ర 2047 ద్వారా వ్యవసాయం, మత్స్యకార రంగం, రవాణా రంగాల్లో అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంట కాలువల్లో ఎక్కడికక్కడ పూడికలు తొలగించి రైతులకు మేలు చేశామన్నారు. ప్రభుత్వం ధాన్యం అమ్మిన 24 గంటల్లోనే నగదు చెల్లించి రైతులను ఆదుకుందని చెప్పారు. రైతులకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తినా మంత్రుల దగ్గరి నుంచి అధికారుల వరకు ప్రతి ఒక్కరూ స్పందిస్తున్నారని, ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంవత్సరం రైతులకు పంటలు బాగా పండాలని,అధిక దిగుబడులు రావాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడీపీ నేత బెజవాడ వంశీ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొమ్మి మురళీ రెడ్డి, అలగర వినోద్‌కుమార్, అశోక్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులు,సురేష్, ప్రభాకర్, విజయ్‌కుమార్, సుబ్బారెడ్డి,రాఘవేంద్రరావు, కోటిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం:ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పల్లె పండుగ కార్యక్రమం జరుపుకొంటున్నామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. బుధవారం కొడవలూరు మండలం పెయ్యలపాలెంలో 1 కోటి రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న బిటి రోడ్డు, 5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూఅభివృద్ధి ప్రధాత నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారు, మంత్రి నారా లోకేష్ గారి సహకారంతో అటు గ్రామాలను,ఇటు పాఠశాలల ఉన్నతికి పాటు పడుతున్నామన్నారు. ఒక వైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి చేస్తున్న సీఎం చంద్రబాబు గారికి ప్రతి ఒక్కరూ రుణపడి ఉంటారన్నారు. ఈ ఏడాది కాలంలో అన్ని రంగాల అభివృద్ధికి నిధులు తెచ్చామన్నారు. గ్రామాల్లో చేపట్టిన పనులు గ్రామస్థులకే అంకితం చేస్తున్నామన్నారు. అవినీతి రహిత నియోజకవర్గాన్ని తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. రాబోయే రోజుల్లోనూ ఇలాంటి అభివృద్ధికి కొనసాగిస్తామని చెప్పారు. కోవూరు నియోజకవర్గంతో తాను ఎన్నికల ప్రచారంలో తాగునీటి సమస్యను ప్రజలు తన దృష్టికి తెచ్చేవారని, కానీ నేడు అన్ని ప్రాంతాల్లో నీటి సమస్యకు పరిష్కారం చూపామన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించామనిచెప్పారు.కొడవలూరులో 10 లక్షలు %జూ=% నిధులతో ముస్లిం సోదరుల కోసం షాదీమంజిల్ నిర్మాణ పనులు చేపట్టామన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో 1 కోటి 23 లక్షల వెచ్చించి 22 సిసి రోడ్లు వేసాం. కొడవలూరు మండలంలో జడ్పీ నిధులు 20 లక్షలతో 4 పనులు జరుగుతున్నాయని వివరించారు. మండలంలో ఎంపీ ల్యాడ్స్ 25 లక్షలతో 5 పనులు జరుగుతున్నాయని వివరించారు. గత ఐదేళ్లుగా అభివృద్ధి ఊసే లేని గ్రామములలో అత్యవసర ప్రాతిపదికన కొత్తగా కల్వర్టుల నిర్మాణం, శిథిలావస్థకు చేరిన పాఠశాలల మరమ్మతులు చేపట్టామని, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో మండలంలోని 2770 ఎకరాల ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నామన్నారు. నాయకులు అందరూ అవినీతికి దూరంగా ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో జీవిఎన్ శేఖర్ రెడ్డి, నాప వెంకటేశ్వర్లు నాయుడు, పందిటి వరప్రసాద్ రెడ్డి, కేతు వెంకటరమణారెడ్డి, భూలోకం విజయ్ కుమార్, కరకటి మల్లికార్జున, నల్లవుల శ్రీనివాసులు,చెముకుల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి రాంప్,మండీల ద్వారా

మామిడి కొనుగోలు చేసుకోవచ్చు

రాంప్- ట్రేడర్స్ - మండిలు వారు మార్కెట్ ఏ డి వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్.

విశాలాంధ్ర- చిత్తూరు: జిల్లాలో గురువారం నుంచి రాంప్, మండీలు వారు మామిడి కొనుగోలు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం సాయంత్రం జిల్లా సచివాల యంలోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డిలతో కలిసి రాంప్, మండీలు ద్వారా మామిడి కొనుగోలు అంశాల పై రాంప్,మండీల వ్యాపారస్తులు, ఉద్యాన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ . రాంప్,మండిల వ్యాపారస్తులు తప్పని సరిగా మార్కెట్ ఏ డి వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే మామిడికాయలు కొనుగోలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తోతాపూరి మామిడికి మద్దతు ధర ప్రకటించిన దీన్ని పూర్తిస్థాయిలో రైతులకు న్యాయం జరిగేలా రాంప్,మండి ల వ్యాపారస్తులు సహకరించాలన్నారు. రాంప్, మండీల వారు ఏ రైతుల నుండి ఎన్ని టన్నుల కొనుగోలు చేశారు. రైతు పేర్లు మామిడికాయల లారీలు ఏ కంపెనీకి లేదా ఇతర రాష్ట్ర లకు వెళుతున్నా అంశాలను, ప్రాసెసింగ్ కంపెనీ వద్ద షిఫ్ట్ లు వారీగా విధులు నిర్వహిస్తున్న ఇన్చార్జిలను నియామకం చేయడం జరుగుతుందని అందులో ఒకరు కచ్చితంగా ఆర్ ఎస్ కే ఇంచార్జ్ ఉన్న సమయంలో ఆ ప్రాసెసింగ్ కంపెనీ వద్దకు అందిన రైతుల పూర్తి వివరాలలో గ్రామం, మండల వాహనం నెంబరు, క్వాంటిటీ, ఆధార్ నెంబర్, బ్యాంకు ఖాతా వివరాలు సంబంధిత ఫోన్ నంబర్లను ప్రొఫార్మా నందు పూర్తి వివరాలను ప్రాసెసింగ్ కంపెనీల వద్ద పర్యవేక్షణను నియామకం కాబడ్డ ఉద్యాన,వ్యవసాయ,ఏ పి యం లు,ఏ పి ఓ లు నమోదు చేయాలన్నారు. ప్రాసెసింగ్ కంపెనీలు 8 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రైతులకు ప్రోత్సాహకంగా రూ.4 అందజేయడం జరుగుతుందని తెలిపారు. రాంప్,మండి వ్యాపారస్తులు మాట్లాడుతూ లారీల బడుగుల,కూలీలు రేట్లు ఎక్కువగా ఉన్నాయని దానికి అనుకూలంగా రేటు ఇవ్వాలని కలెక్టర్ దృష్టి తీసుకురాగా మీ సమస్యలన్నింటినీ నోట్ చేసుకోవడం జరిగిందని లారీల బాడుగులు కూలీల రేట్లు కు సంబంధించి అనాలసిస్ చేసిన తర్వాత మీతో చర్చించడం జరుగుతుందని కలెక్టర్ వారికి సూచించారుఈ కార్యక్రమంలో ఏ డి మార్కెటింగ్ పరమేశ్వర రెడ్డి,ఉద్యాన శాఖ అధికారులు, రాంప్,మండి ల వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి కారు బోల్తా

విశాలాంధ్ర-కలువాయి:కలువాయి మండలం లోని కోటూరుపల్లి వద్ద హైవే 565 పై రోడ్ గుంత వల్ల పెంచలకోన కు చెందిన శేషు పూజారి , వారి కుటుంబసభ్యులు కనిగిరి కు వెళ్లి తిరిగి పెంచలకోనకి వస్తుండగా కారు ఎందుకు తప్పి బోల్తా కొట్టింది కారులో ప్రయాణిస్తున్న 5 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి.వారిలో ముగ్గురు పెద్దవాళ్లు, ఇద్దరు పిల్లలు ఉన్నారు.హైవే మీద నుంచి పక్కనే ఉన్న వాగు పొర%శీ%బోకు లో వెళ్ళి పడింది.

ఘనంగా బాలక్రిష్ణ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-నాయుడుపేట: -సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేటలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సూళ్లూరుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ నెలవల విజయశ్రీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎంపీ మాజీ శాసనసభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకి జన్మదిన శుభాకాంక్షలు చెబుతూ బందిల లక్ష్మీ భారీ కేక్ కట్ చేశారు ఆమె వెంట హైమావతి, సునీతమ్మ, భవాని, అడ్వకేట్ మరియు ఎస్సీ సెల్ అధ్యక్షులు పసల గంగా ప్రసాద్, పలుకూరు ముత్యాలయ్య, బల్లి ముత్యాలయ్య, మోహన్ తిరుపతి జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరి ముండెంబాబు తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు అందరూ పాల్గొన్నారు.

గంగజాతరలో బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం కల్లిపూడిలో బుధవారం జరిగివన గంగజాతర వేడుకల్లో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి పాల్గొన్నారు. కల్లిపూడి గ్రామస్థులు ఈమెకు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని బొజ్జల రిషితారెడ్డి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు రావిళ్ల మునిరాజానాయుడు, ఆ పార్టీ నేతలు మిన్నల రవి, పేట బాలాజీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులను తనిఖీ చేసిన.ఎంపిడిఓ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని పోకూరు గ్రామంలో జరుగుతున్న జాతీయగ్రామీణఉపాధిహామీ పనులను బుధవారం ఎంపిడిఓ నరేంద్ర దేవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.మస్టర్లను తనిఖీ చేసి చదివి వినిపించారు. ఈ సందర్భంగా వేసవికాలంలో కూలీలకు అందుతున్న వసతులను పరిశీలించారు. పనులకు సకాలంలో వచ్చి మీకు ఇచ్చిన కొలతలు ప్రకారం పని పూర్తి చేసుకొని పోవాలని అన్నారు.పనులు నాన్యతగా ఉండాలని అన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలని పీల్డ్ అసిస్టెంట్ సుబ్బా నాయుడు ను ఆదేశించారు.పీల్డ్ అసిస్టెంట్ సుబ్బానాయుడు పని ప్రదేశంలో కూలీలకు కల్పించిన వసతులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పీల్డ్ అసిస్టెంట్ నవులూరి సుబ్బానాయుడు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు కొబ్బరినూనె,సబ్బులు పంపిణీ

విశాలాంధ్ర-కావలి: కావలి పురపాలక సంఘ ప్రజారోగ్య విభాగంలో ఔట్‌సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న వారికి ఏటా ఇచ్చే కొబ్బరినూనె, సబ్బులు, చెప్పులను బుధవారం కావలి మున్సిపల్ కార్యాలయంలో మున్సి పల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ కార్మికులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కావలి పురపాలక సంఘ మేనేజర్ ఫణికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎండి. బషీర్, రెవెన్యూ ఆఫీసర్ అలీమ్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయండి: ఎంపిడిఓ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవచేయాలని ఎంపిడిఓ నరేంద్ర దేవ్ అన్నారు.బుధవారం మండలంలోని సమీర్ పాలెం సచివాలయంను ఎంపిడిఓ నరేంద్ర దేవ్ ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది హాజరు పట్టికను పలు రిజిస్టర్ లను పరిశీలించారు. సచివాలయం సిబ్బంది మొత్తం హాజరుకావడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది.ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సచివాలయంలో అందాల్చిన సేవలను మరింత విస్తృతం చేయాల్చిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూడాలని అన్నారు.సచివాలయం సిబ్బంది ప్రజలపట్ల బాధ్యతాయుతంగా వ్యవహారించాలని అన్నారు.ప్రజలకు సచివాలయం ద్వారా అందే సేవలలో ఎటువంటి జాప్యానికి తావులేకుండా చూడాలని ప్రజలకు సేవచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాకర్లకు శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు

విశాలాంధ్ర-జలదంకి: ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన నేపథ్యంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు నియోజక వర్గ జనసేన నాయకులు బుధవారం వింజమూరు పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేనీ శాలువాలతో సత్కరించి, స్వీట్స్ అందజేశారు. నియోజక వర్గ ప్రగతి, పార్టీల పరిస్థితుల పై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పీఓసీ కొట్టే వెంకటేశ్వర్లు,నిమ్మలపల్లి రామచైతన్య,నియోజకవర్గం లోని జనసేన ముఖ్య నేతలు పాల్గొన్నారు.

నేడు కూటమి ప్రభుత్వం సంబరాలు

విశాలాంధ్ర-రాపూరు:కూటమి ప్రభు త్వం విజయం సాధించి ఏడాది అయిన సందర్భంగా ఈ నె 12 వింతేముంది గురువారం రాపూరు మండల కార్యాలయ ప్రాంగణంలో రాక్షస రాజ్యం పోయి రామ రాజ్యం వచ్చిన సందర్భంగా. ఉదయం 9గం లకు మండలం అధ్యక్షులు. దందో లు వెంకటేశ్వర్లు రెడ్డి. ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ చేయబడును. కా వున కూటమి నాయకులు. కార్యక ర్తలు. అభిమానులు. ప్రజలు. అంద రూ పాల్గొని ఈ కార్యక్రమం ను విజయవంతం చేయవలచింది గా కోరడమైనదనితెలుగు దేశం పార్టీ మండలం అధ్యక్షులు.దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి పిలుపు నిచ్చారు.

పడకేసిన పారిశుధ్యం

పంచాయతీ లలో ఎక్కడ చూసినా చెత్తా చెదారం

మూలన పడిన చెత్త తరలించే రిక్షాలు - తుప్పు పడుతున్న వైనం - పట్టించుకునే నాధుడే కరువు

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలంలో మేజర్ పంచాయతీ లు అయిన కలువాయి, కుల్లూరు పంచాయితీ లలో పరిశుధ్యం పడకేసింది. గ్రీన్ అంబాసిడర్‌లు పేరుకే తప్ప ,పని చేసినట్టు కనపడడం లేదు. పని చేయించుకోవాల్సిన కార్యదర్శులు, అడ్మిన్ లు వారు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. కలువాయిలో, కుల్లూరులో పేడ దిబ్బలు సైతం ఇళ్ల మధ్యలో, రోడ్ పైన వేస్తున్నారు. పందులు సైతం గ్రామాల్లో స్వైర విహారం చేస్తున్నాయి.కలువాయి లో ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి పేరుతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చెత్త సేకరణ కర్మాగారం అసలు లేదు.సేకరించిన భూమి సైతం ఆక్రమణలో ఉంది. మరో పంచాయతీ కుల్లూరులో చెత్త సేకరణ కేంద్రం పంచాయితీ కార్యాలయం, సచివా లయం , వెటర్నరీ కార్యాలయం ఆవరణంలో కట్టడం వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. తడి చెత్త,పొడి చెత్త సేకరణ కొరకు ఏర్పాటు చేసుకున్న రిక్షాలు,ట్రాక్టర్‌లు ప్రైవేట్ వ్యక్తుల చేతిలో పడి పనికిరాకుండా పోయాయి. కలువాయి లో అయితే తడి చెత్త పొడి చెత్త బుట్టలు ఇచ్చిన దాఖలాలు కూడా లేవు,అసలు రోజుకు ఏ విధిలో శుభ్రంగా చిమ్మారు అని ఒక ఫోటో తీసుకున్న దాఖలాలు లేవు. అధికారులు వస్తె అందరూ సిబ్బంది కనపడతారు.మిగతా రోజులు చెత్త చెదారం ఎక్కడికి అక్కడే వదిలేస్తున్నారు.దిబ్బలు వేసి స్థలాలు గ్రామ కంఠాల సైతం ఆక్రమిస్తున్న అధికారులు స్పందించరని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్నతాధి కారు లు స్పందించి చొరవ తీసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: వలేటివారిపాలెం మండలం నూతన తహసీల్దార్ గా నయీమ్ అహ్మద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వలేటి వారిపాలెం తహసీల్దార్‌గా పనిచేస్తున్న శ్రీనివాస రావు ప్రకాశం జిల్లా కొండేపి బదిలీ అయ్యారు.ప్రకాశం జిల్లాలో పనిచేస్తున్న నయీమ్ అహ్మద్ వలేటివారిపాలెం మండల తహసీల్దార్ గా వచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ ప్రసాదు, మండల సర్వేయర్ గోపి రెడ్డి,వి ఆర్ ఓ లు, కార్యాలయం సిబ్బంది నూతన తహసీల్దార్ కు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నయీమ్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని వారు తెలియజేశారు.

ఘనంగా శ్రీసీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలం లోని గార్లపాడు గ్రామం నందు బుధవారం శ్రీ సీత రాముల కళ్యాణము ఘనంగా నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి స్వామి వారి గ్రామంలో ఊరేగింపు గ్రామస్తులు కలసి వైభవంగా నిర్వహించారు.

అక్కంపేటలో వికసిత కృషి సంకల్ప అభియాన్

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం అక్కంేఎట గ్రామంలో బుధవారం కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు వారి ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్ర మంలో పొదలకూరు పరిశోధన శాస్త్రవేత్త సురేఖాదేవి వరిలో విత్తన శుద్ధి ప్రాముఖ్యత వరి పంటలో సస్య రక్షణ వంటి వాటిపై విపులంగా రైతులకు వివరించారు. శ్రీ వెంకటేశ్వర బస్సు విద్యాలయం నుంచి చేసిన శాస్త్రవేత్త సురేష్ బాబు మాట్లాడుతూ పశుపోషణ దాని వలన కలిగే ప్రయోజనాలు గురించి వివరించడమే కాకుండా స్వయం వృత్తిని సాధించే దిశగా రైతులకు మరియు రైతు మహిళలకు సూచనలు సలహాలు చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సుజాత ప్రైమరీ మరియు సెకండరీ ప్రాసెసింగ్ పద్ధతుల గురించి మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు. నీటి సంఘం అధ్యక్షులు కోదండరామిరెడ్డి మాట్లాడుతూ భూసార పరీక్షల గురించి ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఆర్గనైజేషన్ సెక్రటరీ షేక్ అమీర్ భాష, ఎస్జిహెచ్ మహిళలు, వి ఏ ఏ లు, ఏటీఎం రాజేశ్వరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సిపిర్ ప్రయోగించి ప్రాణాలు కాపాడిన సిఐ

విశాలాంధ్ర-కావలి: ఈరోజువివిధ స్వచ్ఛేంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్. ఖాదర్ బాష ఆధ్వర్యంలో. ఇటీవల కావలి ఎం ర్ ఓ ఆఫీస్ ఎదురుగ లేక్ వ్యూ హెూటల్, దగ్గర...ఒక హెూటల్ కార్మికుడు కావలి ఇందిరమ్మ కాలనీ నివాసి చంద్రశేఖర్ అటువైపుగా వెళుతూ గుండె నొప్పితో బాధ పడుచు కుప్పకూలిపోవడం జరిగింది. అసమయంలోఅటు వైపు వెళ్లుచు గమంచిన కావలి వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ ఫీరోజ్ చంద్ర శేఖర్ కు సిపిర్ నిర్వహించి వెంటనే హాస్పిటల్ కు తరలించి ప్రాణాలు కాపాడి వారి కుటుంబలో వెలుగులు నింపడం జరిగింది. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఫిరోజ్ కి, స్వచ్ఛేంద సంస్థల నిర్వాహకులు, దుస్సాలువ, పూల బొకేతో ఘనంగా సత్కరించి,హృదయ పూర్వక ధన్యవాదములు, అభినందనలుతెలియ చేయడం జరిగింది .ఈ నేపథ్యంలో.స్వచ్ఛేందసంస్థల, గౌరవ అధ్యక్షులు బాష, మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్ వారు ఎప్పుడు శాంతి భద్రతలు తో పాటు ఎన్నో సమస్యలను పరిష్కరిస్తూ,సామాజిక సేవాకార్యక్రమములలో పాల్గొంటు ,ప్రజలకు వారి స్నేహపూర్వక సహకారములు అందిస్తున్నారని,అలాగే చంద్ర శేఖర్ ప్రాణాలు కాపాడి అతని కుటుంబమునకు ఎంతో సహాయ, సహకారం అందించారని తెలిపారు. పై అభినందన కార్యక్రమంలో.సర్కిల్ ఇన్స్పెక్టర్ ఫిరోజ్, సబ్ ఇన్స్పెక్టర్ షేక్. జమాల్, గౌరవ అధ్యక్షులు షేక్. బాష,వాయిస్ అఫ్ ముస్లిం మైనారిటీ మొఘల్ సలీం బేగ్,హెల్పింగ్ హాండ్స్ వి ఎం న్ ర్, రత్నమ్మ ఫౌండేషన్, ప్రసాద్ రావు, మీకోసం దిలీప్ కుమార్, హ్యాపీ సేవా సంస్థ, ఘని బాష,రహీమ్ చారిటబుల్ ట్రస్ట్ ఎండీ అలీం, జాగో షేక్ జమీర్,గుడ్ మెన్ బ్రహ్మయ్యఎంపీజే రఫీ అహమ్మద్, ఘంటశాల రామచంద్రయ్య, ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ దామ మధుసూదన్ రావు, పూల చాన్ బాష, తదితరులు పాల్గొన్నారు

దెబ్బతింటున్న ప్రధాన రహదారి



విశాలాంధ్ర-కలువాయి: కలువాయి.మండలం చింతలాత్మకూరు నెల్లూరు ప్రధాన రహదారి వెంబడి కరెంట్ పోల్స్ రోడ్ కి ఇరువైపుల ఐదు కిలోమీటర్లు మేర దించి ఉన్నారూ. అయితే రోడ్ పై ట్రాక్టర్ ల సహాయంతో ఈడ్చుకెళ్తున్నారు. చింతలత్మాకూరూ రోడ్ అంత అంత మాత్రమే ఉంది. ఈ స్తంభాలు రోడ్‌లపై లాక్కెలడం వలన రోడ్ దెబ్బతింటుంది, ఇప్పటికైనా అధికారులు స్పందించి, రోడ్డు దెబ్బ తినకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

డ్రై కార్గో నిర్వహణలో అదానీ కృష్ణపట్నం పోర్ట్ రికార్డు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ 5.74 మిలియన్ మెట్రిక్ టన్నుల డ్రై కార్గోని రవాణా నిర్వహించి కొత్త రికార్డును నెలకొల్పింది, ఇది ఓడరేవు చరిత్రలో అత్యధిక నెలవారీ డ్రై కార్గో వాల్యూమ్.ఎకెపిఎల్ తన అత్యధిక ఒకే రోజు 55,958 మెట్రిక్ టన్నుల రోడ్డు రవాణాను బుధవారం సాధించింది,ఇది కార్గోతరలింపు, లాజిస్టిక్స్ సామర్థ్యంలో ఒక మైలు రాయి. చక్కటి మౌలిక సదుపాయాలు,సరకు రవాణా వ్యవస్థ సమర్థవంతమైన కార్యాచరణ వలన సాధ్యమయ్యింది. ఈ నౌకాశ్రయం మరిన్ని రికార్డులను నెలకొలిపి తన వినియోగదారులకు పరిశ్రమ ఉత్తమ సేవలను అందించేందుకు కృషి చేస్తుంది.ఈ సందర్భంగా అదానీ కృష్ణపట్నం పోర్ట్ యాజమాన్యం తెలుయజేస్తూ ,"ఈ రికార్డు సాధించడంలో కీలక పాత్ర పోషించిన నాయకత్వ బృందానికి వారి నిరంతర మార్గదర్శకత్వం,మద్దతుకు మేము చాలా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ మైలురాయిని చేరుకోవడానికి మాకు సహాయపడిన మాటీం సభ్యులు, అసోసియేట్ విభాగాలందరి అవిశ్రాంత ప్రయత్నాలు, అంకితభావం.ఈ విజయాలు వాణిజ్యానికి ప్రధాన ద్వారంగా,భారతదేశ ఆర్థిక వృద్ధికి కీలక పాత్ర పోషించాలన్న మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాయని పేర్కొన్నారు.

జాతీయ స్థాయి తైక్వాండో బంగారు పతకం గ్రహీతలకు పురస్కారాలు

విశాలాంధ్ర-కందుకూరు:కందుకూరు పట్టణం బుధవారం ఉదయం గత నెల 28 నుండి ఈనెల 1 వ తేదీ వరకు ఒరిస్సా రాష్ట్రంలోని కటక్ పట్టణంలో జరిగిన 8 వ ఓపెన్ తైక్వాండో నేషనల్ ఛాంపియన్ షిప్ లో కందుకూరు నియోజకవర్గానికి చెందిన క్రీడాకారులు లో బాలికల విభాగంలో బి. లక్ష్మీ అక్షర శ్రీ (బంగారు పతకం) సి. లక్ష్మీ ప్రియ (బంగారు పతకం) బాలుర విభాగంలో ఏ.మన్విత్ రాజ్ (బంగారు పతకం) జి. త్రినాథ్ (బంగారు పతకం) టి. ఉత్తం ప్రేమ్ సాత్విక్ (రజత పథకం) పి. సాయి శ్రీ వాత్సవ్ (రజత పథకం) సి. మోహిత్ కేసరి నందన్ (కాంస్య పథకం) లు సాధించిన క్రీడాకారులను శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవా రత్న డాక్టర్ రవ్వా శ్రీనివాసులు ఆధ్వర్యంలో వారికి శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ప్రతిభా పురస్కారాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల ?మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, సొసైటీ అధ్యక్షులు సేవా రత్న రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ జాతీయస్థాయిలో తైక్వాండో లో కందుకూరికి చెందిన బి. లక్ష్మీ అక్షరశ్రీ కి బంగారు పతకం రావడం కందుకూరు పట్టణానికే గుర్తింపు అని అన్నారు. ఈ తైక్వాండో అనే క్రీడా, స్పోర్ట్స్ కోటాలో గుర్తింపు ఉన్నదని తెలిపారు. అలాగే ప్రతి ఒక్క విద్యార్థి విద్యతో పాటు క్రీడలలో కూడా రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఈ.సి.మెంబర్ జయవరపు కిషోర్ ,సభ్యులు బి.వి.ఎస్ ప్రసాద్,బీ.వి.సుబ్బయ్య, తైక్వాండో మాస్టర్ ఎస్కే అబ్దుల్ సలాం,అఖిల్ (బంటి) తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అధికారులను కలిసిన ఆటో డ్రైవర్‌లు

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూర్ పట్టణ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కందుకూరు పట్టణ సిఐ ని ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలసిన ఆటో డ్రైవర్లు కలవడం జరిగింది ఈ సందర్భంగా సిఐ ఎస్ఐ ఆటో కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు అదే సందర్భంలో కందుకూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా ఆటోలు నడుపుకోవాలని ఆటోలను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయొద్దని ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మంచి నడవడికతో ఆటో కార్మికులు ఉండాలని తెలియజేశారు ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారి ఎం నరసింహ డి మహేష్ బాబు జి కోటేశ్వరరావు యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్ ఎ గౌస్ యూనియన్ లో నియమ నిబంధనలు సిఐ కి ఎస్ఐ కి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టీ మాలకొండయ్య ఎస్ కే బాజీ మాలి దార్ల నారాయణ సిహెచ్ సురేష్ పల్లపు వెంకటేష్ గురిజాల దాసు సిహెచ్ ఆదం అక్కిలగుంట ఏసు ఉమామహేశ్వరరావు అడపా లక్ష్మణ ముచ్చు మాల్యాద్రి పోలయ్య తదితరులు పాల్గొన్నారు

పల్లె పండగతో గ్రామాలు అభివృద్ధి :ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర-విడవలూరు: పల్లె పండుగతో పల్లె సీమలో అభివృద్ధి చెందుతాయని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అన్నారు బుధవారం విడవలూరు మండలం చౌకచర్ల విడవలూరు అన్నారెడ్డి పాలెం గ్రామాల్లో ఆమె పర్యటించి పని అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. మిడవలూరు నుండి వావిళ్ళ వరకు 90 లక్షల రూపాయలతో రోడ్డుకు శంకుస్థాపన చేశారు అలాగే అన్నా రెడ్డిపాలెం నుండి అలాగానిపాడు వీర రెడ్డిపాలెం మీదగా వారిని వరకు లాభాలు విధులతో ఒకటిన్నర కోటి రూపాయలతో రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లె పండుగ తో గ్రామాలు మార్గదశ పట్టిందని తెలిపారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గ్రామాలు మౌలిక వసతులు ఏర్పడుతున్నాయని రోడ్డు దగ్గర నుంచి డ్రైనేజీ వరకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారు అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో మట్టి వేసిన దాఖలాలు లేవని ఆమె విమర్శించారు అన్ని గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు పింఛన్లు తల్లికి వందనం అన్నదాత సుఖీభవ పథకాలు అందించామన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నగేష్ కుమారి తాసిల్దార్ చంద్రశేఖర్ ఆ వైసీపీ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి పాశం శ్రీహరి రెడ్డి మాతూరు శ్రీనివాసులు రెడ్డి జడ్పిటిసి తుమ్మల లక్ష్మయ్య సర్పంచ్ క్యాటగిరి ప్రవీణ్ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

జర్నలిజంలో నిజాయితీకి చిహ్నం ఉమామహేశ్వరరావు

విశాలాంధ్ర-కావలి జర్నలిజంలో నేడు ఏమాత్రం అయినా నైతిక విలువలు ఉన్నాయంటే ఉమామహేశ్వరరావు లాంటి వారు కొందరివలనే అని మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ప్రభాకర్ నాయుడు పేర్కొన్నారు.లోకం పోకడ సంపాదకులు స్వర్గీయ రామచంద్రుని రామచంద్రరావు స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును ఆయన హైదరాబాద్ రచన జర్నలిజం కళాశాల ప్రిన్సిపాల్, కావలివాసి రేవూరి ఉమామహేశ్వరరావు కు అందచేశారు.రామచంద్రరావు పేరు తో ప్రతి ఏటా ఒకజర్నలిస్టు కు పదివేల రూపాయల నగదు అవార్డు అంద చేయడం అభినందనీయమని,నాటి రోజుల్లో జర్నలిస్టుగా సమాజానికి రామచంద్రరావు న్యాయం చేశారని, అదే బాటలో ఉమామహేశ్వరరావు ఉన్నత విలువలతో కొనసాగుతున్నారని కొనియాడారు. జర్నలిస్టు లకు ఏ మాత్రం అయినా గౌరవం ఉందంటే ఉమా లాంటి వారు కొందరి వలనే అని ప్రభాకర్ నాయుడు ప్రశంసించారు. సీనియర్ జర్నలిస్టు అవార్డు కమిటీ సభ్యులు జయప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రామచంద్ర రావు సోదరుడు పట్టాభి రామారావు,కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్టు సున్నా మురళి లు ఉమామహేశ్వరరావు ను ఘనంగా సత్కరించి పది వేల రూపాయల నగదు అవార్డు ను బహుకరింపు చేశారు. కార్యక్రమం లో "కళారత్న హంస అవార్డు గ్రహీత మెజిషియన్ మాధవరావు", జనోపకారి సంపాదకులు మస్తాన్, విశ్రాంత బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్, విశ్రాంత యమ్ డి ఒ కళాధర్ రావు తదితరులు అభినందిస్తూ ప్రసంగించారు. కావలిలో జయలక్ష్మి ప్రింటింగ్ ప్రెస్ ఆవరణలో మొదలైన తన జర్నలిజం అంచెలంచెలుగా నేడు హైదరాబాద్ లో విజయపథంలో నడవడానికి అందరి అభిమానమే అని ఉమామహేశ్వరరావు అన్నారు.నాటిరోజుల్లో జర్నలిజం కోసం రామచంద్రరావుఎంతో కొల్పోయారని, ఆయన కుటుంబం అండగా నిలిచిందని, తనకు ఎంతో అనుబంధం ఉన్న రామచంద్రరావు అవార్డు తనకు లభించడం ఆనందంగా ఉందని ఉమామహేశ్వరరావు అన్నారు.గత ఏడు సంవత్సరాలుగా రామచంద్రరావు పేరు తో సాగిస్తున్న అవార్డు బహుకరణ అంకిత భావంతో పని చేసే జర్నలిస్టు లకు కొత్త ఉత్సాహం ఇస్తుందని తెలిపారు.

దౌర్జన్యంగా కట్టవను తొలగించి టేకు చెట్లను నరికి

కులం పేరుతో దూషించిన వారిపై చర్య తీసుకోవాలి

విశాలాంధ్ర-రాపూరు:మర్లపోడి ఆరుందతీయ వాడకు చెందిన పల్లెపు శ్రీనివాసులు,నాపోలం లో దౌర్జన్యంగా ప్రవేశించి,ఈ పోలం నాది అని కులం పేరుతో దూషించినన్ను కొట్టిన చీర్ల వెంకి రెడ్డి నుంచి నాకు న్యాయం చెయ్యాలని సైదాపు రం ఎస్ఐ కి వినతి పత్రం అందజె సానని వివరాలను తెలియజెసిన పాల్లెపు శ్రీనివాసులు.నా పోలంలో సర్వే నెంబర్ 605-1పి లో సాగు చెసుకొంటు జీవనం సాగిస్తున్నాను కొందరు వచ్చి నాపోలం నాది అని టేకు చెట్లుకొట్టిందుకు పోలం కు వున్న కంప కట్టవను జెసిబి తో తొలగించడం తెలుసు కోని పోలం వద్దకు పోయి వారిని నిలదీయగా చీరల్లో వెంకిరెడ్డి మాదిగ నాకోడకా ఎక్కడ వుందిరా నీ పోలం రా రా నిన్ను కూడా జెసిబి కింద వెసి తోక్కిచ్చి వెస్తానని అసరాని మాట లతో దుర్భాషలాడుతుండగా నీ పై కెసు పెడతాను అనగా దిక్కుండె కాడ చెప్పుకోరా మాదిగ నాకోడాక అని చీర్ల వెంకి రెడ్డి అన్నాడు. తనకు ఇంతకు ముందు అనారోగ్యంతో 4 సార్లు ఆపరేషన్ జరిగి వున్నదని నాపై ఏటువంటి దయాదక్షణ్యలు లేకుండా నన్ను కొట్టడం జరిగిందని నాకు చీర్ల వెంకి రెడ్డి వలన ప్రాణ గండం వుందని. నాకు న్యాయం చెయ్యలని,ఇందుకు సాక్షులు మత కాల పెంచల నర్సయ్య,ఎలకచర్ల రాజేంద్ర అక్కడ వున్నారని.నాకు న్యాయం చెయ్యాలని సైదాపురం మండలం,మర్లపోడి ఆరుందతీయ వాడకు చెందిన పల్లెపు శ్రీనివాసులు సైదాపురం ఎస్ ఐ కి వినతి పత్రం అందజెసానని తెలిపారు.

పెంచలకోనలో

ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రం నందు జేష్ఠ పౌర్ణమి సందర్భంగా ఉదయం గం.9లకు శ్రీ వార్లకు స్నపన తిరుమంజనం, విశేష హోమం ఉ.11లకు శ్రీ వార్లకు కళ్యాణోత్సవం,మరియు సాయంత్రం గం.6 లకు తిరుచ్చి ఉత్స వముప్రధా నార్చకులు,వేదపండితుల మంత్రోచ్ఛరణలతో మంగళ వాయిద్య నడుమ ఉప కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది.